Dr. Gopi Krishna Pidatala
State President
+91 95501 90055
sp.tg@ssssoindia.org
gopi.pidatala@ssssoindia.org

SRI SATHYA SAI
SEVA ORGANISATIONS
TELANGANA
www.ssssots.org

Cir.No.27/2026/SP/TG Date: 28-09-2026

# స్వచ్ఛత ద్వారా దివ్యత్వమునకు

## (తేది: 02-10-2026 నుండి 20-10-2026 వరకు)

ఆత్మీయ జిల్లా అధ్యక్షులు / కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ప్రేమపూర్వక సాయిరాం.

మన ప్రియతమ భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ప్రతి సంవత్సరము "స్వచ్ఛత నుండి దివ్యత్వము" వరకు అనే జాతీయ సేవా కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించుకుంటున్నాం. ఈ సంవత్సరము కూడా తేది: **02-10-2026** నుండి **20-10-2026** వరకు ఈ కార్యక్రమమును మరింత ఉత్సాహముగా, సమర్ధవంతముగా నిర్వహించాలని కోరుతున్నాను.

"ఐక్యత - స్వచ్ఛత - దివ్యత్వము" (UNITY-PURITY-DIVINITY) అను విలువలను భగవాన్ బాబావారి ఆదేశాల మేరకు సంస్థ కార్యక్రమాలలో అమలు పరుస్తూనే ఉన్నాము.

బయట పరిసరాల స్వచ్ఛతతో పాటు అంతర్గత శుభ్రత, స్వచ్ఛతకు ప్రాధాన్యమిస్తూ కార్యక్రమాలు చేయవలసి వుంటుంది. స్వామివారు బాహ్య శుభ్రతతో పాటు మానసిక పవిత్రతకు, హృదయ పరిశుద్ధతకు ఎంతో విలువ ఇస్తారని మనందరికీ తెలుసు.

**తేది: 02-10-2026 నుండి 20-10-2026 వరకు కార్యక్రమ నిర్వహణ సూచనలు :**

1. మన ఇల్లు, మన సమితి, భజన మండలి మరియు పరిసరాలు శుభ్రముగా ఉంచుట.
2. ప్రభుత్వ పాఠశాలలలో, మురికి వాడలలో పరిశుభ్రత గురించి అవగాహన కలిగించుట.
3. బాలవికాస్ పిల్లలకు స్వచ్ఛతపై అవగాహన కలిగించుట.
4. మన పలుకులు మృదువుగా, మధురంగా ఉండునట్లు జాగ్రత్తపడుట. మన ఆలోచనలలో సానుకూల దృక్పథము (POSITIVE THINKING) ద్వారా చక్కటి దివ్య ప్రకంపనలు (DIVINE VIBRATIONS) వ్యాప్తి గావించుట.
5. స్థానిక పరిస్థితులను బట్టి దగ్గరలోని ఆసుపత్రులు / ప్రార్థనా స్థలములు / అనాథ ఆశ్రమములు మొదలగువాటిని శుభ్రపరచుట.

సేవా కార్యక్రమముల అనంతరము ఈ క్రింది వివరములను శ్రీ ఏ.వాసుదేవరావు సెల్:9032338384 (రాష్ట్ర పురుష సేవా విభాగ సమన్వయకర్త) గారికి తప్పక పంపించవలెను.

1) సేవ చేసిన ప్రదేశం.

2) సేవకు ముందు మరియు సేవ తర్వాత తీసిన ఫోటోలు.

3) సేవ చేసిన సమయం.

4) సేవలో పాల్గొన్న సభ్యుల వివరములు: పురుషులు / స్త్రీలు / పిల్లలు.

ఈ ఏడాది **October 2** నుంచి **October 20** వరకు ఈ కార్యక్రమం జరుపుకుంటూ, **October 20** తారీకు అంటే, స్వామివారి దివ్య అవతార ప్రకటన రోజు మన ఇంట్లో, మన ఇంటి పక్కల, మన స్కూల్లో, మన ఆఫీసుల పక్కన లేదా మన సొసైటీ పక్కన శుభ్రత నిర్వహించు మునిసిపాలిటీ  పారిశుద్ధ్య కార్మికులను మనము మన మందిరాలకు, సమితిలకు ఆహ్వానించి, వాళ్ళని ప్రేమతో సన్మానించి, వాళ్ళకు ఒక చిన్న అవసరమైన కానుక ఇస్తే బాగుంటుందని ఒక ఆలోచన. మనం కొన్ని జిల్లాల్లో ఇదివరకు చేస్తున్నాము. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఇది చేస్తే బాగుంటుంది అని ఒక ఆలోచనతో మీ అందరితో పంచుకుంటున్నాను. మీరు స్పందించి ఈ కార్యక్రమాన్ని **October 20** నాడు ఎంతమంది పారిశుద్ధ్య కార్మికులకు చేయగలుగుతారో, వాళ్ళని మరియు వాళ్ళ పరివారాన్ని పిలిచి, స్వామివారి ప్రసాదం అందజేసి, వాళ్ళను సంతోషపరచండి. స్వామివారు ఇట్టి కార్యక్రమానికి చాలా ఆనందిస్తారు అని మన భావన.

Jai Sai Ram
Your Prathama Sevak

Dr. Gopi Krishna Pidatala